గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.పి.నవీన్ రావు

రిట్ పిటిషన్ సంఖ్య.23876/2018

**<u>మౌఖిక ఉత్తర్వు:-</u>**

పిటిషనర్ తేది.23-09-1993 నాడు సహాయకుడుగా ఉద్యోగములో చేరెను.దూర విద్యా ద్వారా ఇందిరా గాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ (ఐ.జి.ఎన్.ఓ.యు)లో డిప్లమా కోర్సు చేయుటకు పిటిషనరుకు అనుమతి లభించెను.అతడు 2013 వ సంవత్సరములో ఆ చదువు పూర్తి చేసి డిప్లమా సర్టిఫికేట్ పొందెను.తేది.07-01-2016నాటి ప్రొసీడింగ్స్ లో మరియు చాలా మంది కూడా సబ్-ఇంజనీరు పదివిలో ఇన్ చార్జీగా నియమించబడిరి.తరువాత ఆ ప్రొసీడింగ్స్ లో ఉన్నటువంటి చాలా మంది తేది.23-05-2018 నాటి ప్రొసీడింగ్స్ ద్వారా సబ్ ఇంజనీర్లుగా పదోన్నతి పొందారు. కాని పిటిషనరును ఆలక్ష్యము చేసిరి. పిటిషనరుకు క్రమబద్ధమైన ఖాళీలో సబ్-ఇంజనీరుగా పదోన్నతి ఇవ్వకుండా అతని జూనియర్ కు పదోన్నతి కల్పించుట, ప్రతివాదుల నిరంకుశ, పక్షపాత చర్య గాను, భారత రాజ్యాంగములోని ఆర్టికల్స్ 14 మరియు 16 లోని హక్కులను భంగ పర్చినవి గాను ఉన్నవని గుర్తించాలని మనవి చేస్తూ ఈ రిట్ పిటిషను దాఖలు చేసెను. మరియు పిటిషనర్ క్రమమైన సబ్-ఇంజనీరు పదవికి పదోన్నతి పొందుటకు జూనియర్స్ కు ప్రమోషన్ ఇచ్చిన తేది నుండి తనకు కూడా అర్హత కలదని ప్రకటించాలని వేడుకొనెను.

2. పిటిషనర్ తరపు న్యాయవాది శ్రీ, ఎమ్.సురేందర్ రావు యొక్కయు మరియు ప్రతివాదుల తరపున న్యాయవాది శ్రీ.జి విద్యాసాగర్ యొక్కయు వాదనలు విన్నాము.

3. పూర్వపు ఎపి.యస్.ఇ.బి. జనరేషన్ కార్పొరేషన్, ట్రాన్స్ మిషన్ కార్పొరేషన్ మరియు డిస్ట్రిబ్యూషన్ కంపెనీలుగా ఏర్పడి మూడు వేర్వేరు అంశాల నిర్వహణ చేయుటకు ఎలక్ట్రిసిటీ జనరేషన్, ట్రాన్స్ మిషన్

మరియు డిస్ట్రిబ్యూషన్ విభాగములుగా నియమించబడినవి. ఎపి.యస్.ఇ.బి. హయంలో వివిధ పదవులలో ఉండే ఉద్యోగుల సర్వీస్ నిబంధనలు క్రమ బద్ధీకరుస్తూ ప్రకటన జారీ చేయబడినది. క్రొత్త సంస్థలు అమలులోనికి వచ్చిన తరువాత ఈనిబంధనలను పొందుపర్చిరి. 2009వ సంవత్సరములో టి.ఓ.ఓ.ఎమ్.ఎస్. సంఖ్య.265, తారీఖు 11-02-2009 ప్రకారము పార్ట్-III యొక్క ఉద్యోగ నిబంధనలు సవరణ చేయబడినవి.అట్టి సవరణను అనుసరించి సబ్- ఇంజనీరు పదవికి గల నిబంధనల ప్రకారము ఆ వ్యక్తి ఏదైనా ఎలెక్ట్రికల్ / మెకానిక్ /సివిల్ / టెలికమ్యూనికేషన్స్/కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ తదితర వాటిలో లేక బోర్డు / ప్రభుత్వము వారిచే గుర్తించబడిన సమాన అర్హత కలిగి ఉండాలి.

4.పిటిషనరుకు ఐ.జి.ఎన్.ఓ.యు. వారు ఇచ్చిన డిప్లమా సర్టిఫికేట్ కలదనియు, స్టేట్ బోర్డు వారి టెక్నికల్ ఎడ్యుకేషనుకు విధించిన అర్హతకు, అట్టి డిప్లమా సర్టిఫికేట్టు సరితూగియున్నదని గుర్తించబడినదని, అందువలనపిటిషనర్ ప్రోమోషన్ పొందుటకు అర్హుడని పిటిషనర్ తరపు న్యాయవాది వాదించెను.ఈ కోర్టులోని ద్విసభ్య సభ వారు డబ్ల్యు.పి. సంఖ్య.22385/ 2014 మరియు బ్యాచ్ కేసులో డిప్లోమాలు, డిగ్రీలు దూర విద్యా ద్వారా పొందినవి చెల్లవని తీర్మానించిరి.సుప్రీం కోర్టు వారు ఈ తీర్మానముతో ఏకీభవించిరి.ఏమైనను, పిటిషనర్ ఉన్నత న్యాయస్థానము వారి తీర్పును సవాలు చేస్తూ కేసు వేయుటకు అనుమతి నీయవల్సినదిగా సుప్రీం కోర్టును కోరెను. అట్టి కేసును కొట్టివేస్తూ, తగిన ఉపశమనమును పొందుటకు పిటిషనరుకు స్వేచ్ఛను ఇచ్చిరి.భారత రాజ్యాంగములోని ఆర్టికల్ 226 క్రింద ఈ న్యాయస్థానము యొక్క అసాధారణ అధికార పరిధిని కోరడం తప్ప పిటిషనరుకు వేరే మార్గము లేదు. ఐ.జి.ఎన్.ఓ.యు. వారిచ్చిన డిప్లమాను స్టేట్ బోర్డు యొక్క టెక్నికల్ ఎడ్యుకేషన్ వారు మిగిలిన డిప్లమాలతో,పిటిషనర్ డిప్లమా సరితూగునని గుర్తించినందునను, మరియు సంబంధిత అధికారుల అనుమతితోనే, ఈ కోర్టును దూర విద్యా ద్వారా చేసినందనను ప్రమోషన్ ను పిటిషనరుకు ఇవ్వకుండా

ఆపివేయరాదని వాదించెను.

5.డిప్లమా కోర్స్ చేయుటకు పిటిషనరుకు 2011 వ సంవత్సరములోనే అనుమతి ఇవ్వబడగా అతడు 2013 వ సంవత్సరములో అట్టి డిప్లొమా కోర్సును పూర్తి చేసెను. ఈ కోర్టులోని ద్విసభ్య సభవారి నిర్ణయము ప్రకారము డిప్లొమాలు, డిగ్రీలు, దూర విద్యా ద్వారా విద్యాసంస్థలు/విశ్వ విద్యాలయములు ప్రధానము చేసిన సర్టిఫికేట్టు చెల్లదనియూ ప్రతివాది తరపు న్యాయవాది వాదించెను.ఈ కోర్టు డివిజన్ బెంచ్ నిర్ణయాన్ని సుప్రీంకోర్టు సమర్థించింది.2011వ సంవత్సరము వరకు జె.ఎన్.టి.యు. వారి ద్వారాఇవ్వబడిన డిగ్రీలకు/డిప్లోమాలకు వర్తించునని గౌరవనీయమైన సుప్రీం కోర్టు వారు పరిమిత ఉపశమనమును ఇచ్చిరి.సేవా నిబంధనల ప్రకారము, బోర్డు కానీ (ప్రస్తుతము కార్పోరేషన్/ కంపెనీ కాని ఏదైననూ) లేక రాష్ట్ర ప్రభుత్వము వారిచే, విధించబడిన అర్హతలకు సమానముగా ఒక డిప్లొమా ఉన్నదని గుర్తించాలి. అంతే గాని, రాష్ట్ర బోర్డు యొక్క సాంకేతిక విద్య వారి గుర్తింపు చెల్లదు.కాబట్టి పిటిషనరుకు అవసరమైన అర్హత లేనందున తేది.23-05-2018 నాటి ప్రమోషన్, ప్రొసీడింగ్స్ లో అతనికి పదోన్నతి ఇవ్వబడలేదు.

6. పిటిషనర్ తరపు సీనియర్ న్యాయవాది తెలిపినట్లుగా, ఈ కోర్టులోని ద్విసభ్య సభ వారు డబ్ల్యు.పి.సంఖ్య.22385/2014, మరియు బ్యాచ్ కేసులో ఇచ్చిన తీర్పు ప్రకారము, దూర విద్య పద్ధతి ద్వారా పొందిన డిప్లోమాలు మరియు, డిగ్రీలు చెల్లనేరవు.ద్విసభ్య సభ వారి తీర్పును సవాల్ చేస్తూ జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వ విద్యాలయము వారు గౌరవనీయ సుప్రీం కోర్టులో సివిల్ అప్పీల్స్ సంఖ్యలు.3697-3698/2018 ను దాఖలు చేసిరి. సివిల్ అప్పీల్స్ విచారణకు వచ్చినప్పుడు, అప్పీలుదారు విశ్వ విద్యాలయము పారదర్శక విధానములో ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రమే ప్రవేశము కలిగించినదనియూ, ఫ్యాక్టరీ అందుబాటులో నున్నదనియూ, ప్రాక్టికల్ శిక్షణ ఇవ్వబడినదనియూ, డి.ఇ.సి.ఎక్స్. పోస్ట్ ఫాక్టో ఆమోదం ఇచ్చినదనియూ మరియు ప్రమాణాల విషయములో

రాజీపడలేదనియూ సుప్రీం కోర్టు వారికి తెలిపిరి.2009వ సంవత్సరము తరువాత దూర విద్య విధానము మూసివేయబడినదనియూ, సుప్రీం కోర్టు వారికి సమాచారం అందినది. ఉన్నత న్యాయస్థానము వారి అభిప్రాయము సుప్రీం కోర్టు వారి తీర్పుకు అనుగుణముగా ఉన్నదని సుప్రీం కోర్టు వారు తీర్మానించుచూ, అప్పీలుదారు – విశ్వ విద్యాలయము వారిచే, అంతకుమునుపే విద్యా సంవత్సరము 2009–2010 వరకు ప్రవేశము పొందిన అభ్యర్ధులకు ఇవ్వబడిన డిగ్రీలు మరియు డిప్లొమాలు మాత్రము యధాప్రకారము గానే ఉండుననియూ, దానికి సంబంధించినంత వరకు ఈ కోర్టు యొక్క ఉత్తర్వులు సవరించబడెను.

7.ఇక్కడ సుప్రీం కోర్టు వారి తీర్పులోని సంబంధిత పేరాగ్రాఫ్ లను వెలికి తీయవలెను. పేరాగ్రాఫ్ 4 మరియు 6 ఈ క్రింది విధముగానున్నవి.

“4. ఎ.ఐ.సి.టి.ఇ. వారి నిబంధనలు అనుసరించవలెననియూ, సాంకేతిక విద్యలో దూర విద్యకు అనుమతి లేదని సమర్పించబడింది. ఆవిధముగా నోటీసు జారీ చేయుట అనే ప్రత్యేక విషయము వున్ననూ, ఉన్నత న్యాయస్థానము వారి అభిప్రాయము సుప్రీం కోర్టు తీర్పుకు అనుగుణంగా ఉన్నది.....”

“ 6. ఉన్నత న్యాయస్థానము వారు ప్రస్తుత కేసులో ప్రత్యేక విషయములని వ్యక్త పరచిన అభిప్రాయము చట్ట ప్రకారము సరియైనదని, ప్రతివాది తరపు న్యాయవాది చేసిన మనవిలోని యోగ్యతను మేము గుర్తిస్తూ అట్టి ప్రత్యేక విషయములైన నోటీసు జారీ చేయుట గూర్చి ఉత్తర్వులో గమనించితిమి. భవిష్యత్తులో నిబంధనలను పాటించవలెననియూ, ఇప్పటికే విద్యా సంవత్సరము 2009–2010వరకు ప్రవేశము పొందిన అభ్యర్ధులకు అప్పీలుదారు – విశ్వ విద్యాలయము వారు ఇచ్చిన డిగ్రీలు మరియు డిప్లొమాలు యధా ప్రకారము ఉండుననియూ ఆదేశించుచున్నాము, ఆ మేరకు వివాదాస్పద ఉత్తర్వులు సవరించబడెను. ”

8. ఈ కోర్టు యొక్క తీర్మానమును సమర్ధించుచూ జె.ఎన్.టి.యు.వారు విద్యా సంవత్సరము 2009–

2010 వరకు అభ్యర్థులకు ప్రవేశము కల్పించి ప్రధానము చేసిన డిగ్రీలు మరియు డిప్లొమాల విషయములో మార్పులేదని పరిమిత ఉపశమనమును ఇచ్చినట్లుగా తెలియుచున్నది.మిగిలిన అన్ని విషయాలలో ద్విసభ్య సభ వారి తీర్మానము అంతిమ తీర్పుగా నున్నది.ఐ.జి.ఎన్.ఓ.యు. అప్పీలును దాఖలు చేయలేదనియూ, అందువలన ఐ.జి.ఎన్.ఓ.యు. ఇచ్చిన డిప్లొమాలు సేవ్ చేయలేదని కోర్టు తెలియచేసినది..సుప్రీం కోర్టు ఇచ్చిన ఉత్తర్వు నుండి వెలికి తీసిన 6వ పేరా గ్రాఫ్ లో చూపిన విధంగా, విద్యా సంవత్సరము 2009-2010లో ప్రవేశము పొందిన విద్యార్థులకు జె.ఎన్.టి.యు. ద్వారా ఇవ్వబడిన డిప్లొమాలు / డిగ్రీలు మాత్రమే సేవ్ చేయబడినవి.పిటిషనర్ డిప్లొమా కోర్సును 2011 నుండి 2013వ సంవత్సరము వరకు చేసెను.దానిములముగా, లేకపోతే అతను ప్రయోజనకరమైన నిబంధన పరిధిలోకి రాదు.కాబట్టి ఈ కోర్టులోని ద్విసభ్య సభ వారి ప్రకటనను గౌరవనీయ సుప్రీం కోర్టు వారు ఆమోదించిన దృష్ట్యా పిటిషనర్ సంపాదించిన డిప్లొమో చెల్లదు.అందుచేత, తేది.23-05-2018 నాడు మిగతా ఉద్యోగులకు ప్రమోషన్ ఇచ్చి పిటిషనరుకు ఇవ్వకపోవుట తప్పు కాదు.సీనియర్ న్యాయవాది శ్రీ జి. విద్యాసాగర్. సరిగ్గా చెప్పినట్లుగా, పిటిషనర్ తేది.23-05-2018 నాడు పదోన్నతి పొందిన తక్కిన ఉద్యోగులతో సమానముగా తనకు పదోన్నతి కావాలని కోరుకోనెను. మరే విధమైన ఉపశమనమును కోరుకోలేదు.పిటిషనరుకు కావల్సిన అర్హత లేనందున, అతనికి ప్రమోషన్ ఇవ్వకపోవుట చట్టరీత్యా నేరం కాదు.

9. రిట్ పిటిషన్ ఆరంభంలోనే రద్దు చేయదగినది. ఆ ప్రకారమే కొట్టివేయబడినది.ఖర్చుల గూర్చి ఉత్తర్వులు లేవు.పెండింగులో ఉన్న ఇతర పిటిషన్లు ముగించబడినవి.

పి నవీన్ రావు, న్యాయమూర్తి

తేదీ: 23-07-2018